క్లుప్తంగా

గురువుల పాత్ర కీలకం



మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులను ఉన్నత స్థానాలకు నిలబెట్టడానికి గురువుల పాత్ర కీలకమని మండల విద్యాశాఖ అధికారి భూక్య పూల్‌చంద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సత్యంనగర్ కాలనీ ఎంపీపీఎస్ పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు రాంజీనా యక్, శివలక్ష్మిలను శనివారం సన్మానించా రు. కార్యక్రమంలో ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం రా ణి, హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, సెక్రటరీ హాలీయానాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అండగా ఉంటాం..

గూడూరు: ప్రతిభ కలిగిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ అండగా ఉంటుందని అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అప్పరాజ్‌పల్లి, రాములుతండా, జగన్నాయకులగూడెం పాఠశాలల విద్యార్థులకు శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వసుధ ఫౌండేషన్ సహకారంతో స్టడీ మెటీరియల్స్ ఉచితంగా అందించారు. అనంతరం అప్పరాజ్‌పల్లి గ్రామంలో కొత్తగా నిర్మితమైన సీతారామచంద్రస్వామి ఆలయానికి ధూప దీప నైవేద్యాలకు క్లబ్ ప్రతినిధి మాధవపెద్ది వెంకట్‌రెడ్డి రూ.15వేలు అందించారు.

స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

బయ్యారం: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్‌తోపాటు ఫీజు రియింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బయ్యారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు సురేష్, లోకేష్, రహీం, మహేష్, వినయ్ పాల్గొన్నారు.

తీర్పు చరిత్రాత్మకం

కురవి: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు చరిత్రాత్మకమని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కరణం రాజన్న, నాయకులు కన్నె వెంకన్న పాల్గొన్నారు.

శిలాఫలకం ధ్వంసం

కురవి: మండలంలోని బలపాల శివారు లింగ్యా తండా గ్రామంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ ప్రారంభించిన శిలాఫలకం ధ్వంసం చేసినట్లు మాజీ సర్పంచ్ గుగులోత్ రాంలాల్ శనివారం తెలిపారు. పోలీసులు విచారణ చేసి ధ్వంసం చేసిన వారిని గుర్తించి చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశాడు.

వైద్యశిబిరం

నర్సింహులపేట: మండలంలోని పడమటిగూడెం గ్రామంలో శనివారం జనవికాస సేవ సంస్థ ఆధ్వర్యంలో వైద్యశిబిరంను నిర్వహించి 180మందికి పరీక్షలు చేసి, మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యబృందం కోట నరేష్, రాము, కిరణ్, సందీప్, రాధాకృష్ణ దేవి, నిఖిత, సంస్థ మేనేజర్ కందునూరి సుకన్య, కార్యదర్శులు శ్రీకాంత్, ఉపేందర్, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

తరగతి గదులను పూర్తి చేయాలి

కురవి: మండల కేంద్రంలోని జెడ్పీహైస్కూల్‌లో పెండింగ్‌లో ఉన్న తరగతి గదులను వెంటనే పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యుడు కొలిపాక వీరేందర్ డిమాండ్ చేశారు. శనివారం కురవి జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రేమ్‌కుమార్, ఉజ్జ పాల్గొన్నారు.

జర్కిన్ల పంపిణీ

గూడూరు: గూడూరు గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు, ఆటో, ట్రాక్టర్ డ్రైవర్లకు శనివారం జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలునాయక్, మండల అధ్యక్షుడు చిట్టి వెంకన్నయాదవ్ ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో జర్కిన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీరం శ్రీపాల్‌రెడ్డి, అర్రెం వీరస్వామి, రాసమల్ల యాకయ్య, ఎలమందల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కుక్కల బెడదను నివారించాలి

మహబూబాబాద్ రూరల్: గ్రామాలలో వీధి కుక్కల బెడద ఎక్కువ ఉందని, వాటిని అరికట్టడానికి ప్రభుత్వం చర్య తీసుకోవాలని సింగారం మాజీ ఎంపీటీసీ తోట యాకాంబ్రం శనివారం కోరారు.

నూతన కమిటీ ఎన్నిక

కురవి: మండల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఎన్నిక శనివారం సంఘం ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో జరిగింది. మండల అధ్యక్షుడిగా సురేందర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీశైలం, గౌరవ అధ్యక్షుడిగా యాకయ్య, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, రామ్మూర్తి, మదార్, కోశాధికారిగా రాజు, సభ్యులుగా శ్రీను, భిక్షపతి, గణేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రజల భాగస్వామ్యంతో 'స్వచ్ఛదనం-పచ్చదనం'



గార్ల: మాట్లాడుతున్న డీపీఓ హరిప్రసాద్



కురవి: మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ నర్మద



నెహ్రూసెంటర్: మాట్లాడుతున్న రామ్మోహన్‌రెడ్డి

గార్ల: మండలంలోని గ్రామాల్లో ఈ నెల 5నుంచి ఈనెల 9వ తేదీ వరకు స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ మండల అధికారులకు సూచించారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని అన్ని శాఖల అధికారులకు అవగాహన కల్పించారు.

తొర్రూరు: ప్రజల భాగస్వామ్యంతో 'స్వచ్ఛదనం-పచ్ఛదనం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ తెలిపారు. ఈనెల 5 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమంపై శనివారం డివిజన్ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణంలో పరిశుభ్రత, పచ్ఛదనం ప్రోత్సహించి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో వైద్యులు మానస, వెన్నెల, మేనేజర్ కట్టా స్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

నెహ్రూసెంటర్: ఈనెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జరగనున్న స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమాన్ని మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులో నిర్వహించి జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీలో చేపట్టాల్సిన పనులు, విధులపై శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్, ఫ్లోర్ లీడర్లు సూర్నపు సోమయ్య, అజయ్‌సారథి రెడ్డి, డీఈ ఉపేందర్, మేనేజర్ శ్రీధర్, మెప్మా డీఎంసీ విజయ, మెడికల్ ఆఫీసర్ రమ్య పాల్గొన్నారు.

కురవి: మండల కేంద్రంలోని రైతువేదికలో పచ్ఛదనం- స్వచ్ఛదనం కార్యక్రమంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు జెడ్పీ సీఈఓ నర్మద హాజరై మాట్లాడారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేయాలని, ఐదు రోజులపాటు కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వీరబాబు, ఎంపీఓ మహమూద్ గౌస్ పాల్గొన్నారు.

పెద్దవంగర: స్వచ్ఛదనం-సచ్ఛదనం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ వేణుమాధవ్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కార్యక్రమంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీపీఎం నళిని, పీఆర్ఏఈ దయాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ యాకుపాషా, నోడల్ అధికారి శ్రీనివాస్, ఏపీఎం రామాచారి పాల్గొన్నారు.

దంతాలపల్లి: పచ్ఛదనం, పరిశుభ్రత కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని మండల ప్రత్యేక అధికారి వీరన్న అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్ఛదనంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వివేక్‌రామ్, మండల నోడల్ అధికారి శ్రీదేవి, ఏపీఎం దివాకర్ రాయ్, డీటీ శ్రీలత, అధికారి అప్సర్ పాషా పాల్గొన్నారు.

నర్సింహులపేట: స్వచ్ఛదనం-పచ్ఛదనం విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి రాజేందర్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మాధవి, ఎంపీఓ కిన్నెర యాకయ్య, డీటీ సంజీవ పాల్గొన్నారు.

నెల్లికుదురు: మండల కేంద్రంలోని రైతువేదికలో మండల ప్రత్యేక అధికారి జినుగు మరియన్న, ఎంపీడీఓ బాలరాజు స్వచ్ఛదనం- పచ్ఛదనంపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఓ నెలకుర్తి రవీందర్‌రెడ్డి, ఎంపీఓ పద్మ పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు అమృతం

మరిపెడ రూరల్: తల్లిపాలే బిడ్డకు అమృతమని ఏఎన్ఎం శ్రీలత అన్నారు. మరిపెడ మండలం దంటకుంటతండా గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రం-1, 2, దుబ్బతండా అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు.

గూడూరు: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మూడోరోజు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కళావతి, అంగన్‌వాడీ టీచర్లు మంగమ్మ, సువర్ణ పాల్గొన్నారు.

కురవి: మండలంలోని తిర్మలాపురం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. అలాగే సీరోలు మండలం చింతపల్లి గ్రామంలో ర్యాలీ తీశారు.

కొత్తగూడ: తల్లిపాల వారోత్సవాలను మండల కేంద్రంలో అంగన్‌వాడీ, ఆశకార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పీహెచ్‌సీ వైద్యాధికారి శివప్రసాద్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



మరిపెడ రూరల్: దంటకుంటతండా అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు..

నెహ్రూసెంటర్: తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఇందిరానగర్ సెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో బాలింతలకు శనివారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఎల్లారీశ్వరి, భానుమతి పాల్గొన్నారు.

తొర్రూరు రూరల్: మండలంలోని ఫత్తేపురం గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జలగం సునీత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

వైద్యశిబిరం ఏర్పాటు చేయాలి

గార్ల: మండలంలోని గోపాలపురం గ్రామంలో విషజ్వరాలను అరికట్టేందుకు గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేయాలని న్యూడెమోక్రసీ మండల నాయకుడు సీహెచ్ గణేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం గోపాలపురం జీపీ ఎదుట ధర్నా నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, కొండల్‌రావు నరసయ్య, మహేష్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

నెహ్రూసెంటర్: రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఈనెల 8నుంచి 21వ తేదీ వరకు జరుగనున్న దశలవారి పోరాటాల కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. సమావేశంలో సూర్యం, భాస్కర్ రెడ్డి, యాకయ్య, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

7న అఖిల భారత ఓబీసీ మహాసభ

మహబూబాబాద్ అర్బన్: ఈనెల 7న అఖిల భారత ఓబీసీ మహాసభలు పంజాబ్ రాష్ట్రంలోని అమృతసర్‌లో నిర్వహిస్తున్నట్లు తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు దొంతోజు ఓంకార్, ఏటీఓ రామకృష్ణ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో చలో అమృతసర్ వాల్ పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. బీసీ ఉద్యోగులు ఐక్య పోరాటాలు చేసి హక్కులను, డిమాండ్లను సాధించుకోవాలన్నారు. మహాసభకు బీసీలు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునిగంటి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గసభ్యులు శివప్రసాద్, వెంకటేష్, చంద్రశేఖర్, రఫీక్, కుమార్, రామకృష్ణ, మనోజ్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

వైద్యుల పోస్టులను భర్తీ చేయాలి

గార్ల: గార్ల సీహెచ్‌సీ ఆస్పత్రిలో వైద్యుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శనివారం ఆస్పత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. ఈధర్నాను ఉద్దేశించి సీపీఎం జిల్లా నాయకుడు కందునూరి శ్రీనివాసరావు మాట్లాడారు. ఇటీవల జరిగిన బదిలీల్లో గార్ల ఆస్పత్రిలో పనిచేస్తున్న 10మంది వైద్యుల్లో 9మంది ఒకేసారి బదిలీపై వెళ్లినట్లు తెలిపాడు. ఆస్పత్రిలో ఒక్క వైద్యుడు మాత్రమే విధులు నిర్వహించలేక పోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. కార్యక్రమంలో నాయకులు అంబటి వీరస్వామి, హరినాయక్, వీరభద్రం, పెద్దవెంకటేశ్వర్లు, సత్యవతి, మౌనిక, మౌలాన, తదితరులు పాల్గొన్నారు.



ఆస్పత్రి ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

ఏపీఎంపై ఎమ్మెల్యే ఆగ్రహం



ఏపీఎంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే

నెల్లికుదురు: ఇదేనా మహిళలకు మీరు ఇచ్చే గౌరవం అని మయూరి మండల సమైక్య ఏపీఎం వరదయ్యపై ఎమ్మెల్యే మురళీనాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని మయూరి సమైక్య కార్యాలయంలో నిర్వహించిన 15వ వార్షిక మహాసభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఇంత ఇరుకు గదిలో ఇతర శాఖల అధికారులు లేకుండా మహిళా సంఘం సభ్యులను నిలబెట్టి మహాసభను ఎలా నిర్వహిస్తారని మండిపడ్డారు. మహిళలు పాల్గొనే సమావేశం ఎలా నిర్వహించాలో తెలువకుండానే ఎలా ఉద్యోగం చేస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలను అవమానిస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే ఏపీఎంను హెచ్చరించారు. ఏపీఎంపై అసహనం వ్యక్తం చేస్తూ సభను వాయిదా వేసి ఎమ్మెల్యే వెళ్లిపోయారు.

కళాశాల ఏర్పాటు చేయాలి

చిన్నగూడూరు: మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లను మండల కమిటీ ఆధ్వర్యంలో సర్వే చేశారు. మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు, కార్యదర్శులు రాజేష్, సందీప్, సుధీర్, మనోజ్, గిరిబాబు, అశ్విత, దీక్షిత, తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

వైన్‌షాపులో చోరీ

గార్ల: గార్లలోని శ్రీరామా వైన్‌షాపులో శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి సీసీ కెమెరాలను ధ్వంసం చేసి, నగదు ఎత్తుకెళ్లినట్లు ఎస్సై ఎన్.జీనత్‌కుమార్ తెలిపారు. దొంగలు వైన్ షాపు వెనుక భాగంలో తలుపును పగులగొట్టి లోనికి ప్రవేశించి కౌంటర్‌లో గల రూ.7వేల నగదుతోపాటు సీసీ కెమెరా డీవీఆర్ బాక్స్, ట్యాబ్‌ను ఎత్తుకెళ్లారు. మొత్తం చోరీకి గురైన నగదు వస్తువుల విలువ సుమారు రూ.24,500 ఉంటుందని షాపు యజమాని పేర్కొన్నాడు. సంఘటనా స్థలాన్ని ఎస్సై పరిశీలించారు. వైన్‌షాపు అకౌంటెంట్ అర్వపల్లి శివ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

విద్యుత్ మోటారు చోరీ

చిన్నగూడూరు: రామాలయంలో విద్యుత్ మోటార్ చోరీ జరిగిన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. ఆలయ కమిటీ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం తెల్లవారుజామున ఆలయ పూజారి ఆలయంలోకి ప్రవేశించగానే బావి వద్ద విద్యుత్ వైర్లు చిందరవందరగా పడి ఉన్నట్లు తెలిపారు. దీంతో విద్యుత్ మోటారు చోరీ జరిగినట్లు గుర్తించిన ఆలయ కమిటీ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి

మరిపెడ రూరల్: మండలంలోని బాల్యతండాకు చెందిన రైతు బోడ అమర్‌సింగ్ తన పశువులను గడ్డి మేయడానికి శనివారం గ్రామ శివారులోకి తీసుకెళ్లాడు. అక్కడ గడ్డి మేస్తున్న క్రమంలో తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ తీగలకు ఎద్దు తాకడంతో అక్కడికక్కడే మృతి చెందింది. దాని విలువ సుమారు రూ.80వేలు ఉంటుందని రైతు బోరున విలపించాడు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

కురవి: మండల కేంద్రంలో ముత్తినేని వీరన్న శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడికి కుమారులు లేక పోవడంతో కుమార్తె అనూష తండ్రికి తలకొరివి పెట్టింది.

బైక్ పైనుంచి పడి వ్యక్తికి తీవ్రగాయాలు

తొర్రూరు రూరల్: బైక్ పైనుంచి జారిపడి ఓ వ్యక్తి తీవ్ర గాయాలపాలైన సంఘటన శనివారం రాత్రి మండల పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన విశ్వనాథం స్థానిక కాటన్ మిల్లులో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వ్యక్తిగత పని నిమిత్తం మండలంలోని నాంచారిమదూరుకు వెళ్లి తిరిగి తొర్రూరుకు వస్తున్న క్రమంలో వెలికట్ట శివారు జగద్గురు ఆశ్రమం సమీపంలో బైక్ అదుపుతప్పి కిందపడ్డాడు. తలకు తీవ్ర గాయమైంది. స్థానికులు హుటాహుటిన 108లో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు

గూడూరు: ఎలాంటి వారైనా గుడుంబా తయారీ, విక్రయాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలతో పాటు ప్రభుత్వ పథకాలు రద్దు చేయిస్తామని సీఐ కె.బాబూరావు, ఎక్సైజ్ శాఖ సీఐ ఎస్.భిక్షపతి హెచ్చరించారు. మండలంలోని ఎర్రకుంటతండా, సురేష్‌నగర్ గ్రామాల్లో శనివారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. బెల్లం పానకం ధ్వంసం చేసి, 60 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. ఎర్రకుంటతండాలో ఐదుగురు, సురేష్‌నగర్‌లో ఒకరిపై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై సీహెచ్. నగేష్ పోలీసు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

డోర్నకల్: మండలంలోని గుర్రాలకుంట గ్రామపంచాయతీ పరిధి టేకులతండాలో శనివారం డోర్నకల్ పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు సీఐ ఉపేందర్‌రావు తెలిపారు.

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ టౌన్, రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో పట్టణ శివారు కాలనీలు, తండాల్లో శనివారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి 550 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. 25 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని, 3 కేసులు నమోదు చేశారు. ఈదాడుల్లో టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్, టౌన్, రూరల్ ఎస్సైలు అరుణ, దీపికరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

బయ్యారం: మండలంలోని కిష్టాపురంలో గుడుంబా స్థావరాలపై గార్ల-బయ్యారం సీఐ రవికుమార్, ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో శనివారం దాడులు నిర్వహించారు. పలువురిపై కేసులు నమోదు చేసినట్టు పోలీసు అధికారులు తెలిపారు.

దంతాలపల్లి: మండలంలోని తూర్పుతండాలో గుగులోత్ లచ్చిరాం, గుగులోతు నవీన్ ఇళ్లలో పోలీసులు సోదాలు నిర్వహించి వారి వద్ద 13 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, 400 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజు తెలిపాడు.

కేసముద్రం: మండలంలోని కోరుకొండపల్లి గ్రామ శివారు మెగ్యాతండాలో, భుక్యారాంతండా జీపీ శివారు కాలనీతండాలో ఎస్సై మురళీధర్‌రాజు ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై శనివారం దాడులు నిర్వహించారు.

పెద్దవంగర: మండలంలోని వడ్డెకొత్తపల్లి పరిధిలోని బొత్తల తండా, బొమ్మకల్లు పరిధిలో కాండ్యాతండాల్లో గుడుంబా స్థావరాలపై శనివారం పోలీసులు దాడులు నిర్వహించారు. 20 కేజీల పటిక, 25 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నారు.

గార్ల: మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన ధరావత్ కుమార్ ఇంట్లో శనివారం పోలీసులు దాడి చేసి గుడుంబా స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎన్.జీనత్‌కుమార్ వెల్లడించారు.

నెల్లికుదురు: మండలంలోని మర్రికుంటతండా, మిత్యాతండాలోని గుడుంబా స్థావరాలపై శనివారం దాడులు చేసి 30లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని 3500 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు. గుగులోతు అరుణ, లక్పతి, రాజమ్మ ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



గూడూరు: ఎర్రకుంటతండాలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహిస్తున్న పోలీసులు



నెల్లికుదురు: బెల్లంపానకం ధ్వంసం చేస్తున్న పోలీసులు



మహబూబాబాద్ రూరల్: తనిఖీ చేస్తున్న టౌన్ సీఐ దేవేందర్

బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా సాయి ముఖేశ్



మహబూబాబాద్ అర్బన్: బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా తొర్రూరు పట్టణానికి చెందిన సాయి ముఖేశ్‌ను నియమిస్తున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు యలమంచిలీ వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు.

బీజేవైఎం మండల అధ్యక్షుడిగా సందీప్




పెద్దవంగర: బీజేవైఎం మండల అధ్యక్షుడిగా ఉప్పరగూడెం గ్రామానికి చెందిన మెరుగు సందీప్ నియమితులయ్యారు.శనివారం బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్ నియామక పత్రాన్ని అందించారు.

టీపీఎస్ఎఫ్ జనరల్ సెక్రెటరీగా యాకూబ్‌రెడ్డి

నెల్లికుదురు: టీపీఎస్ఎఫ్ మండల జనరల్ సెక్రెటరీగా మండలంలోని రాజులకొత్తపల్లి పంచాయతీ కార్యదర్శి బుర్రి యాకూబ్‌రెడ్డిని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడిగా మోతీలాల్



గూడూరు: బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని ఏపూరు గ్రామనికి చెందిన వాంకుడోతు మోతీలాల్‌నాయక్‌ను నియమించారు.

ప్రతీ సోమవారం ప్రజావాణి

తొర్రూరు: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతీ సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తొర్రూరు ఆర్డీఓ నర్సింగరావు తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామన్నారు.

సంక్షిప్త సమాచారం

టై, బెల్టుల పంపిణీ

కురవి: మండలంలోని రాజోలు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మహబూబాబాద్ పట్టణానికి చెందిన తాడూరి మల్లికార్జున్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం టై, బెల్టులను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం విజయరాణి, ఉపాధ్యాయులు రాములు, కార్తీక్, సుభాషిణి, అస్మత్‌పాషా పాల్గొన్నారు.

ఏఈఓల బదిలీల ప్రక్రియ

మహబూబాబాద్ రూరల్: వ్యవసాయ విస్తరణ అధికారుల బదిలీల ప్రక్రియ ఆన్‌లైన్ ద్వారా జిల్లా కేంద్రంలోని రైతువేదిక కార్యాలయంలో శనివారం నిర్వహించారు. వ్యవసాయ శాఖ రాష్ట్ర డైరెక్టర్ డి.గోపి ఆన్‌లైన్ ద్వారా ఏఈఓల బదిలీలపై ఉన్న మార్గదర్శకాలను గురించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఏడీఏలు లక్ష్మీనారాయణ, శోభన్ బాబు, డీఏఓ కార్యాలయ సూపరింటెండెంట్ నాగరాజు, ఏఓలు, ఏఈఓలు పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్‌లో విద్యార్థులకు సీట్లు


కురవి: మండల కేంద్రంలోని సిద్దార్థ హైస్కూల్‌లో చదువుతున్న ఇద్దరు విద్యార్థులకు ఝాన్సీలోని సైనిక్ స్కూల్స్‌లో సీట్లు వచ్చినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అలువాల కార్తీక్, కరస్పాండెంట్ ఉమారాణి శనివారం తెలిపారు. విద్యార్థులు మాలోత్ జ్ఞానేశ్వర్, బానోత్ దివ్య సీట్లు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు మనూ, వెంకన్న, విజయ్‌రాజ్, జ్యోతి అభినందించారు.

సన్మానం



కేసముద్రం: మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో ఇటీవల పదవీ విరమణ పొందిన మాజీ సర్పంచ్ రావుల విజితరెడ్డి, వార్డుసభ్యులను శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజితరెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర సభ్యుడు రావుల రవీచందర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, హెచ్‌ఎంలు కనకయ్య, ప్రమీల పాల్గొన్నారు.

గోరింటాకుతో ఆరోగ్య ప్రయోజనాలు



తొర్రూరు: గోరింటాకుతో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని సిద్దార్థ హైస్కూల్ చైర్మన్ ముత్తినేని సోమేశ్వరరావు అన్నారు. డివిజన్ కేంద్రంలోని సిద్దార్థ హైస్కూల్‌లో శనివారం ఆషాఢమాస గోరింటాకు సంబురాలు నిర్వహించారు.

విద్యార్థికి ఉపాధ్యాయుల ఆర్థికసాయం

మరిపెడ రూరల్: మండలంలోని చిల్లంచర్ల ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థి అలువాల గౌతమ్ తల్లి అలువాల సోమలక్ష్మీ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. ఉపాధ్యాయులు విద్యార్థి కుటుంబానికి రూ.3వేల ఆర్థికసాయం శనివారం అందజేశారు. అదేవిధంగా భవిష్యత్‌లో గౌతమ్ చదువుకు తోడ్పాటు అందిస్తామని ఉపాధ్యాయులు ముందుకు వచ్చారు. కార్యక్రమంలో ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం సంపతయ్య, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, శ్రీశైలం, నరహరి, సంతోష్ పాల్గొన్నారు.

రోడ్డు సమస్యను పరిష్కరించాలి

నర్సింహులపేట: మండల కేంద్రంలోని బాలుర ఎస్సీ హాస్టల్‌కు వెళ్లే రోడ్డు చాలా ఇబ్బందిగా మారిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కోకన్వీనర్ గంధసిరి జ్యోతిబసు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌ను సందర్శించి రోడ్డు మార్గంతో ఉన్న ఇబ్బందులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

రైతులకు కరెంట్ కష్టాలు..!

మరిపెడ రూరల్: రైతులకు కరెంట్ కష్టాలు మొదలయ్యాయి. బావులపై ఆధారపడిన రైతులు వందల ఎకరాల్లో వరినాట్లు వేశారు. దీంతో ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక లోడు పడడంతో అవి కాలిపోతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు వ్యవసాయ క్షేత్రాలల్లో అమర్చి ఉండడంతో వాటిని మరమ్మతులు చేపట్టేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని వీరారం శివారు అజ్మీరతండాకు చెందిన ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో రైతులే మోసుకొని తీసుకెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ట్రాన్స్‌ఫార్మర్‌ను మోసుకెళ్తున్న రైతులు